ప్రజాశక్తి
శుక్రవారం 9 జూన్ 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ..

11న కలెక్టరేట్ వద్ద నిరసన

జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మోడీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగే హెూంశాఖ మంత్రి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ.. ఈ నెల 11న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) పార్టీల జిల్లా ఉమ్మడి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ 2014లో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా హామీ ఇచ్చిందని, కేంద్రంలో అధికారంలో వచ్చిన తరువాత గత పార్లమెంటులో, ఎన్నికల సందర్భంగానూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని చెప్పారు. ప్రత్యేక హెూదా ప్రసక్తే లేకుండా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిందని, విభజన చట్టంలోని హామీలు అరకొరగా అమలు చేసిందన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక నిధుల గురించి ఊసే లేదని, పోలవరం నిర్మాణం పూర్తి చేయడానికి కేంద్రం నిధులు విడుదల చేయకపోగా 2 లక్షలకు పైగా ఉన్న నిర్వాసితుల ▶ 3లో

దూసుకొచ్చిన మృత్యువు

- మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టిన టిప్పర్..
- నిడమలూరులో వివాహానికి వచ్చి..
  తిరిగి వెళుతుండగా రోడ్డుప్రమాదం
- తల్లి, కుమారుడితో పాటు
  మరో యువకుడు మృతి
- శోకసంద్రంలో నిడమలూరు
  దళిత కాలనీవాసులు

బోల్తా పడిన టిప్పర్, మృతిచెందిన కోటిరత్నం, ప్రవీణ్, దిలీప్

ప్రజాశక్తి-టంగుటూరు

అప్పటివరకూ అందరితో ఆనందంగా గడిపారు. ఐదు నిమిషాల వ్యవధిలోనే ఆనందమంతా ఆవిరైంది. వివాహానికి వచ్చి తిరిగి వెళుతుండగా టిప్పర్ రూపంలో వచ్చిన మత్యువు ముగ్గురిని బలి తీసుకుంది. ఈ ప్రమాదంలో ఎంపీటీసీ మేళం చిన్నమ్మాయి కుమార్తె బందెల మేరీ అలియాస్ మేళం కోటిరత్నం (29), కోటి రత్నం కుమారుడు బందెల ప్రవీణ్ (9), మేళం దిలీప్ (19) అక్కడికక్కడే మతిచెందారు.

మండలంలోని ఎం.నిడమలూరు ఎంపీటీసీ మేళం చిన్నమ్మాయి సమీప బంధువు మేళం ఫణీంద్ర వివాహం గురువారం నిడమలూరులో జరిగింది. ఎంపీటీసీ చిన్నమ్మాయి కుమార్తె కోటిరత్నం సహా ఆమె మనమడు ప్రవీణ్ ఈతముక్కల నుండి నిడమలూరులోని వివాహానికి హాజరయ్యారు. వివాహం ముగిసిన అనంతరం మధ్యాహ్నం అందరూ భోజనాలు చేసి సరదాగా కబుర్లు చెప్పుకున్నారు. అనంతరం చిన్నమ్మాయి కుమార్తె కోటిరత్నం, మనుమడు ప్రవీణ్‌ను ఈతముక్కలలో వదిలి పెట్టి రావాలని సమీప బంధువు మేళం దిలీప్‌కు మోటార్ సైకిల్ ఇచ్చి పంపారు. నిడమలూరు నుండి ముగ్గురితో ఈతముక్కలకు బయలుదేరిన మోటార్‌సైకిల్‌ను నిడమలూరు గ్రామ శివారు పెట్రోలు బంకు సమీపంలో మర్లపాడు నుండి నిడమలూరు వైపు వస్తున్న ఏపీ 39 యుఎన్ 4443 నెంబరు గల అశోక్ లేలాండ్ టిప్పర్ వేగంగా ఢీకొంది. మోటార్ సైకిల్‌ను ఢీ కొన్న టిప్పర్ పల్టీ కొట్టి రోడ్డు పక్కన పొలాల్లోకి దూసుకెళ్లి తిరగబడింది. సమాచారం ▶ 3లో

కుప్పలుతెప్పలుగా ఫైళ్లు.!

- ఇన్ని ఫైళ్లు ఎందుకు ఉన్నాయి?
- కలెక్టర్ తనిఖీల్లో
  వెలుగుచూసిన 'కట్టలు'
- ఫైల్ మిస్సింగులూ ఈ జిల్లాలో
  ఎక్కువగా ఉన్నాయని ప్రస్తావన

ఓ సెక్షన్ కార్యాలయంలో పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, పక్కనే పేరకుపోయిన ఫైల్స్ (సర్కిల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కలెక్టర్ దినేష్‌కుమార్ ఉదయాన్నే తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరారు. కలెక్టరేట్‌లోకి వచ్చారు. కారు దిగి వెంటనే తన కార్యాలయంలోకి వెళ్లకుండా గ్రౌండ్‌ఫ్లోర్‌లో అన్ని సెక్షన్లు కలిపి ఉన్న ఆఫీసులోకి అడుగు పెట్టారు. ఆయన లోపలికి వెళ్లగానే అక్కడున్న ఫైళ్ల కట్టలను చూసి ఆశ్చర్యపోయారు. ఏమిటి ఇన్ని ఫైళ్లు ఇక్కడ ఉన్నాయి? అసలు వాటిని చూస్తున్నారా? లేదా? చూస్తే ఇన్ని ఎందుకు పేరుకుపోయాయి? అని సెక్షన్‌హెడ్‌లను ప్రశ్నించారు. సెక్షన్ ఆఫీసుల్లో ఉన్న ఫైళ్ల కట్టలను చూసి ఆయనే ఆశ్చర్యపోయారు. ఇన్ని ఫైళ్లు ఎందుకు పెండింగులో ఉన్నాయంటూ ప్రశ్నించారు. ఇవన్నీ తాజాగా వచ్చిన ఫైళ్లు సార్.? అంటూ సూపరింటెండెంట్లు సమాధానం చెప్పారు. అసలు చూస్తున్నారా? అని కలెక్టర్ ప్రశ్నించారు. 'అన్నీ ప్రోగ్రెసులో ఉన్న ఫైళ్లే సార్..' అంటూ ఒక సెక్షన్ సూపరింటెండెంట్ చెప్పారు. 'మీరు ఉద్యోగంలో చేరినప్పటి నుంచీ రిటైర్ అయ్యే వరకూ ప్రోగ్రెసులో ఉంటాయి? అలా ఉంటే పనులు ఎలా అవుతాయి?' అని కలెక్టర్ సుతిమెత్తగా హెచ్చరించారు. భూసేకరణ విభాగంలో భారీగా ఫైళ్లు కట్టలుకట్టలుగా ఉన్నాయి. వీటిని చూసి ఆయన ఆశ్చర్యపోయారు. ఇందుకు ఇలా పేరుకుపోయాయంటూ పదేపదే హెచ్చరించారు. ఫైళ్లను త్వరితగతిన పరిష్కారం చేయడానికి ఓ పద్ధతిని పెట్టుకోవాలని డిఆర్‌ఒ శ్రీలత, కలెక్టరేట్ ఏవో చిరంజీవికి సూచించారు. ఓ స్కానర్ ఏర్పాటు చేసుకుని అన్ని ఫైళ్లను స్కానింగు చేసి ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. సెక్షన్లలో ఫైళ్లు కట్టలుకట్టలుగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు. ఇలా ఫైళ్లు ఇక్కడే నెలల తరబడి పెండింగులో ఉంటే జనం సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. కలెక్టర్ వెళ్లిన అన్ని సెక్షన్లలో ఫైళ్లు గుట్టలుగుట్టలుగా పడి ఉన్నాయి. సిబ్బంది కూర్చున్న కుర్చీలు తప్ప మిగతా స్థలమంతా ఫైళ్లతోనే నిండిపోయింది. ఇక్కడ ఇన్ని ఫైళ్లు ఎందుకుంటాయనేది చూస్తే ఈ సెక్షన్లకు మండలాల నుంచి ఆర్డీవో ద్వారా వివిధ రకాల ఫైళ్లు తుదిగా కలెక్టర్ లేదా జేసీ ఆమోదం కోసం వస్తాయి. ఇక్కడ నుంచీ డిఆర్‌ఓకు, అక్కడ నుంచీ జేసీకి వెళతాయి. ఆఖరుకు కలెక్టర్ వద్దకు చేరతాయి. ఉదహారణకు ఒక భూమి 22ఏ కింద ఉంటే మండలం నుంచీ తహాశీల్దారు ద్వారా ఆర్డీఓకు వస్తుంది. ఆయన చూసి జీ సెక్షన్‌కు పంపుతారు. ఇక్కడ నుంచీ డిఆర్‌ఓకు, తర్వాత జేసీ, ఆయన చూశాక కలెక్టర్‌కు పంపుతారు. ఈ క్రమంలో ఎవరో ఒకరు ▶ 3లో

కలెక్టరేట్‌లో ఓ సెక్షన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



బాపట్లలో మున్సిపల్ జాతానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిూస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నాగభూషణం, నాగేంద్ర

4లో ▶

నాగులుప్పలపాడులో జాతాలో పాల్గొన్న నాయకులు

యాంత్రీకరణతో వ్యవసాయం కనుమరుగు

- కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి
- నాగులుప్పలపాడుకు చేరిన జీపు జాతా

5లో ▶

గోన ప్రతాప్‌ను సన్మానిస్తున్న నాయకులు

టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా 'గోన'

వెలిగండ్ల : టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా గోన ప్రతాప్ నియమతులయ్యారు. టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా గోన ప్రతాప్ గురువారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి, టిడిపి నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, ముక్కు పెద్దిరెడ్డి, బీసీ సెల్ నాయకులు గవదకట్ల హరి, కొండు భాస్కర్‌రెడ్డి, మండల కస్టర్ ఇన్‌ఛార్జి కారంపూడి వెంకటేశ్వర్లు, బత్తుల తిరుపతిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యదర్శులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీ కార్యదర్శిగా ఎస్. సుబ్రహ్మణ్యం, మూల గుంటపాడు పంచాయతీ కార్యదర్శిగా కె.రామారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. పాత శింగరాయ కొండ పంచాయతీ కార్యదర్శులు ఎ.శ్రీనివాసరావు, శానంపూడి పంచాయతీ కార్యదర్శిగా సాంబశివరావు, కలికివాయి పంచాయతీ కార్యదర్శిగా ఆంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. గతంలో శింగరాయకొండ కార్యదర్శి శరత్‌బాబు సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జి కార్యదర్శిగా ఆర్.సైదులును నియమించారు ప్రస్తుతం శింగరాయ కొండ కార్యదర్శిగా నెల్లూరు జిల్లా నుంచి ప్రమోషన్‌పై వచ్చిన ఎస్.సుబ్రహ్మణ్యం బాధ్యతలు చేపట్టారు. మూలకొండపాడు కార్యదర్శి నజీర్ చీమకుర్తికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కె. రామారావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శులను పంచాయతీ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

కార్యదర్శిని సన్మానిస్తున్న పంచాయతీ సిబ్బంది

CHANGE OF NAME

I, **BAJAWADA SOWJANYA**, (Old Name) W/o.**SIVA PRASAD BOLLU**, resident of D.No. 54-1-44/B, Railpeta, 3rd line, Ongole, Prakasam District, Andhra Pradesh
I have changed my name from **BAJAWADA SOWJANYA** to **BEZAWADA SOWJANYA** (New name) W/o. **SIVA PRASAD BOLLU**,
Hence forth i will be known as **BEZAWADA SOWJANYA** will be applicable for all purposes

CHANGE OF D.O.B

I, **HARIPURAM VARALAKSHMI** is mother of No: **14445476H**, Rank: **L/HAV(DMT)**, Name: **DHARAMARAO HARIPURAM** presently residing at Main Street, Chintala Poluru Village, Marripadu Post, Meliaputti Mandal, Srikakulam District, Andhra Pradesh, Pin: 532215.
as per my Aadhar & Pan,
I have changed my Date of Birth from 01-01-1956 to 01-01-1957
as per affidavit dated 03-06-2023 before public Notary, Srungavarapukota.

ఎస్‌వికెపి కళాశాల పాలకమండలి
అధ్యక్షుడిగా 'యక్కలి'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని ఎస్‌వికెపి కళాశాల అధ్యక్షుడిగా యక్కలి కాశీవిశ్వనాథం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాశీవిశ్వనాథంను కళాశాల వంశపారంపర్య అధ్యక్షుడు యక్కలి శ్రీనివాసరావు, కళాశాల కార్యదర్శి సకలా నరసింహులు, కమిటీ సభ్యులు ఇమ్మడిశెట్టి బాలసుబ్బారావు, ప్రిన్సిపల్ బి.దీప, సిబ్బంది మిరియాల నాసరయ్య అభినందించారు. ఈ సందర్భంగా యక్కలి కాశీవిశ్వనాథం మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

విద్యార్థులు డిగ్రీ తరువాత పోస్ట్ గ్రాడ్యుయేట్ వ్యవసాయ రంగాలకు చెందిన కోర్సులు చదివి ఉన్నత స్థాయికి చేరాలని మాజీ ఎమ్మెల్యే, కెబిఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు కదిరి బాబూరావు తెలిపారు. మండలంలోని శీలంవారిపల్లిలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవ్సరం చదువుతున్న విద్యార్థులకు మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గురువారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. తొలుత కదిరి బాబూరావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు వేడుకలను ప్రారంభించారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది సివిల్స్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ. 10 లక్షల ప్రత్యేక పారితోషికాన్ని అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, అద్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

CHANGE OF NAME

I, **KOPPOLU JHANSI RANI**, (Old Name) W/o. **KOPPOLU VENKATA SUNIL KUMAR**, resident of 7-5-21 (304), Flat No-304, AVN Residency, Mangamur Road, Ongole, Prakasam District, Andhra Pradesh
I have changed my name from **KOPPOLU JHANSI RANI** to **JAVANGULA JHANSI RANI** (New name) W/o. **KOPPOLU VENKATA SUNIL KUMAR**,
Hence forth i will be known as **JAVANGULA JHANSI RANI** will be applicable for all purposes

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

సామి రంగనాయకులు కుమారుడు అయిన సామి సుధాకర్ అను నేను ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణం గాంధీరోడ్డు హర్సన్ వీధిలో కాపురం ఉంటున్నాము. నా పేరుతో ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబర్ 4579/1987 గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. నేను బండ్లమిట్టలోని మాషాపు నుండి గాంధీరోడ్ లోని మా ఇంటికి తేది 25-01-2023 న వచ్చి నా ఫైల్ చూడగా ఒరిజినల్ డాక్యుమెంట్ కనపడలేదు. చుట్టుపక్కల వెతికినను దొరకలేదు. ఒరిజిన డాక్యుమెంటు దొరికిన వాళ్ళు ఈ క్రింది చిరునామాకు గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచ వలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
సామి సుధాకర్
గాంధీ రోడ్డు, హర్సన్ వీధి,
జిల్లా కోర్టు ఎదురు,ఒంగోలు
సెల్ నెంబర్ : **9849267900**

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్: 28/2023

మోపూరి సుబ్బారెడ్డి ...వాది
వర్సెస్
పిడుగు వెంకటేశ్వరరెడ్డి,@ వెంకటేశ్వర్లు ..ప్రతివాది

To
పిడుగు వెంకటేశ్వర రెడ్డి @ వెంకటేశ్వర్లు,
తండ్రి వెంకటరామిరెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయ్, నివాసము,
నాంచా రెడ్డి పాలెం,సంతనూతలపాడు
మండలం,ప్రకాశం జిల్లా, అనువారికి ,

పై నంబరున వాది మీపై దావా పరిహారములు రాబట్టుకొను నిమిత్తం దావా చేయగా మీకు నోటీసు నిమిత్తం తేది 10-07-2023 న ఉదయం 10:30కి వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
ఏపీ442/1979
పెళ్ళూరి వసుంధర
ఏపీ2163/2010
అడ్వకేట్స్
సీతారాంపురం,ఒంగోలు

వేలం నోటీసు

In the court of the Principal Senior Civil Judge at :: Bapatla.
E.P.No. 32/2005
in
O.S.No. 33/2004.

Between:
Muddana Raghavaiah, son of Janaki Ramaiah, aged about 69 years, Hindu, business, resident of P edanandipadu Village and Mandal, Bapatla JCJC...D.Hr.
Versus
Chennupati Ranga Rao, son of Subba Rao, Business, aged about 68 years, resident of Vijaya Saradhi, House No.10, Block No. 4, Kendriya Vidya Vihar, Mayuri Nagar, Opposite A PSRTC Bus Body Building Unit, Miyapur, Hyderabad.....J.Dr.

పై నెంబరు అమలులో J.Dr. తాలూకు ఈ క్రింద తెలిపిన E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది. 19-06-2023 తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషములకు బహిరంగ వేలము జరుగునని తెలియపరచట మైనది. కావున వేలం పాటలో పాల్గొనువారు వేలం పాటలో పాల్గొన వచ్చును.

Item No:1

షెడ్యూలు

Guntur District - Narasaraopet Registration District - Chilakaruripet Sub District -Plaparru Village - D. No. 260 an extent of Ac 2.04 cents out of Ac 27.66 cents Bounded by:
East: Chennupati Raja Rao, Nagaraju Yagna Narayana Etc.,
South: Chittineni Sambaiah West: Jampani Venkata Rao
North: Muddana Jayasree
DHR Value: Rs. 5,30,000/-
Amin Value: Rs.16,32,000/-

Item No:2

Guntur District - Narasraaopet Registration District Chilakaluripet Sub District -
Palaparru Village - D. No. 258 an extent of Ac 1.50 cents out of Ac 29.04 cent-bounded by
East: Duddempudi Venkata Ramana
South: Thokala Nageswara Rao and others
West: Chennupati Raja Rao North: Podili Anjaia and others
DHR Value:5,30,000/
Amin Value : Rs.12,00,000/

Note: 1. E. A. No. 140/12 is allowed. Attachment over 1/3rd share is raised.
Remaining part of schedule property brought for sale 2. Sale will be conducted subject to mortgage

వేలం వాయిదా: **19-06-2023.**
పరధర్ హియరింగ్ : **26-06-2023**

D.Hr. తరపు అడ్వకేటు,
Nallamothu Subba Rao,
Advocate,
Rajasekhararaopet, Bapatla.
Cell No. 9866331763.

తహశీల్దారుకు నాయకుల వినతి

రేషన్ దుకాణాల్లో కందిపప్పు ఇవ్వాలి

ప్రజాశక్తి-దర్శి

రేషన్‌షాపులలో రెండు నెలలుగా కంది పప్పు ఇవ్వడం లేదని సిపిఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు.లబ్ధిదారులకు కంది పప్పు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మేరకు తహశీల్దారు వెంకటేశ్వర్లుకు సిపిఎం బృందం గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రంగరావు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లోకిలో కందిపప్పు రూ. 150 ఉందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం రూ. 67 అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న కందిపప్పుతో పేదలపై కొద్ది భారం తగ్గుతున్నట్లు తెలిపార. ఈ కార్యక్రమంలో నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఈమని నాగేశ్వరరావు, ఉప్పు నారాయణ, షేక్ కాలేబాష, జాన్ తదితరులు పాల్గొన్నారు.

PASSPORT LOST

Passport was lost in auto near Head Post Office Center at ongole, bearing number is **C 366200** issued on the name of **PASULURI VIJAYA BHASKAR RAO** Flat No F3, Thota Gupthas Enclave, Ongole, Prakasam District, A.P. If anyone find it, please inform at the following mobile number immediately - **9849170683.**

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఒ.ఎస్ నెం. 111/2018
జాజుల పెద్ద రాఘవరెడ్డి మరియు ఇతరులు - వాదులు
వర్సెస్
జాజుల యలమందరెడ్డి మరియు ఇతరులు - ప్రతివాదులు
టు
డి6. కోట్ల పెద్ద రాగమ్మ, భర్త: కోటిరెడ్డి
డి7. కోట్ల బాల రాగమ్మ, భర్త: వెంకటేశ్వరరెడ్డి
All are: వెల్లంపల్లి గ్రామము, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా.
మీరు పై కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొన కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేదీ: 19-06-2023న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా హాజరై ఏట్టి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసియున్నది. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును అని తెలుపడమైనది.
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది: 19-06-2023.
స్థలం: దరిశి, తేది: 8-06-2023

జి.టి.శివశర్మ, వాదుల తరుపు అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా, సెల్: 95054 00327

ఒంగోలు 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.942/2019

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఎంసి బ్రాంచ్ ఒంగోలు (ఆంధ్ర బ్యాంక్, ఒంగోలు) ...వాది
వర్సెస్
సింగోతి నాగరాజు ..... ప్రతివాది

To
సింగోతి నాగరాజు,తండ్రి శ్రీనివాసరావు, నివాసం హౌస్ నెంబర్ 17-026-573, కరుణా కాలనీ, ఒకటవ లైను, ఒంగోలు, అని వారికి ,

వాది మీ పై దావా పరిహారములు రాబట్టుకును నిమిత్తం పై నంబరున దావా చేయగా మీకు నోటీసు నిమిత్తం తేది 23-06-2023 న ఉదయం 10:30 కి వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
ముదివర్తి రాఘవరావు
ఏపీ442/1979
పెళ్ళూరి వసుంధర
ఏపీ2163/2010
అడ్వకేట్స్
సీతారాంపురం,ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P.No. **118** OF **2022**

Between:
V. Madhavi Latha and others ...Petitioners
AND
V. Singaiah and others ...Respondents

To,
R-1: V. Singaiah, S/o. V. Veeraiah, Aged: Major, Occ: Driver, R/o. Nehuru Nagar, Ongole, Prakasham District, Andhra Pradesh-523001.
R-4: V. Papamma, W/o. V. Moshe, Aged: 65 years, Occ: Housewife, R/o. Inturu Village, Amarthaluru Mandal, Guntur District, A.P.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against R2, R3 & R5 and you Respondent No. 1 & 4. Several times notices were issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on the day of 05-07-2023 for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.
(BY THE ORDER OF THE COURT)

Sd/- L.R.PRAKASH,
K. DIVYA,
Advocates,
H.No. 10-308/A/2, Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

10 నుంచి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

ప్రజాశక్తి-బాపట్ల

పట్టణంలో మురుగుకాల్వల్లో మట్టి తొలగించి చెత్తాచెదారం నిల్వ లేకుండా శుభ్రపరచి దోమలను నివారించేందుకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ విలేకరులకు తెలిపారు. గురువారం కమిషనర్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 10 నుంచి నెలాఖరు వరకు పట్టణంలో మేజర్, మీడియం, మైనర్ డ్రైన్లు పూర్తి స్థాయిలో సిల్ట్ (మట్టి) తొలగించే ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో మొత్తంగా 133 కిలోమీటర్ల మేర ఉన్న సైడ్ డ్రైన్లను శుభ్రపరచి మురుగు నీటిపారుదలకు ఆటంకం లేకుండా చేసేందుకు పూర్తి స్థాయిలో 20 రోజులు పాటు ఈ పనులు చేపడుతున్నామన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో దోమల దోమలతో పట్టణ ప్రజలకు జ్వరాల బారిన పడకుండా దోమల నివారణకు పారిశుధ్య పనులు చేపడుతున్నామన్నారు. ఈ నెల 10న బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను ప్రారంభిస్తారు. పారిశుధ్య కార్మికులు ఉదయం సమయంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తారు. అయితే మధ్యాహ్నం నుంచి ఈ ప్రత్యేక పారిశుధ్య పనుల్లో పాల్గొని సైడు కాల్వల మరమ్మతుల పనులను చేపడతారన్నారు. పట్టణంలో 34 వార్డుల్లో ఆయా సచివాలయ పరిధిలో ఒక్కొక్క కార్యదర్శికి ముగ్గురు పారిశుధ్య కార్మికులను కేటాయిస్తారు. మారుమూల సందుల్లోని ప్రతి చిన్న మురుగుకాల్వను సైతం శుభ్రపరిచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు పట్టణంలో మేజర్ డ్రైయిన్లలో మట్టి తొలగింపునకు పట్టణ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన 40 మంది పారిశుధ్య సిబ్బందితో ఈ ప్రత్యేక పనులు చేపడుతున్నామన్నారు. ఈ 10 నుంచి 30 వరకు జరిగే ప్రత్యేక పారిశుధ్య పనులకు ఏ విధమైన ఆటంకం కల్పించకుండా ప్రజలు సహకరించాలన్నారు. అదేవిధంగా పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను నిషేధం అమలు చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయించే వారిపై దాడులు నిర్వహించి అపరాధ రుసుము వసూలు చేస్తున్నామన్నారు. పూర్తి స్థాయిలో పట్టణంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధానికి ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. సమావేశంలో పట్టణ పర్యావరణ అధికారి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

బాపట్ల మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్

మాట్లాడుతున్న కమిషనర్

అనారోగ్యంతో 'కాళంగి' మృతి

ప్రజాశక్తి-పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరులో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు కాళంగి వెంకటనారాయణ(82) మృతి చెందారు. అనారోగ్యంతో ఉండగా ఇటీవల హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాళంగి మృతి పట్ల బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు. ఆలయ అభివృద్ధికి కాళంగి ఎంతో కృషి చేశారన్నారు. కాళంగి మృతి పట్ల కమిటీ సభ్యులు శ్రీరాం వెంకటసుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బి భాస్కర్‌రావు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్, స్థానిక పురుగు మందుల దుకాణ డీలర్లు సంతాపం తెలిపారు. గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు వివరించారు.

కాలుతున్న వరి కుప్పను కాపాడే ప్రయత్నం చేస్తున్న గ్రామస్తులు

తాతావారిపాలెంలో వరి కుప్ప దగ్ధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలం సూరేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారిపాలెం గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన పడమట శివ నాగరాజుకు చెందిన 1.50 ఎకరాల వరి కుప్ప అగ్నికి ఆహుతయ్యింది. గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత నెలరోజుల కాలంలో గ్రామంలో నాలుగు వరి కుప్పలు, రెండు వరి గడ్డి వాములకు నిప్పుపెట్టి దగ్ధం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ నాగరాజుకు చెందిన కుప్పను మంటల నుంచి కాపాడేందుకు గ్రామస్తులు పెద్దఎత్తున ప్రయత్నించారు. అలాగే అగ్నిమాపక సిబ్బంది కూడా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఇదిలావుండగా ప్రతి ఏటా నగరం మండలం పెద్దవరం గ్రామంలో ఒకరికొకరు వరి కుప్పలకు నిప్పు పెట్టుకుని కాల్చుకునే పరిస్థితి ఉండేది. అది ఇప్పుడు తాతావారిపాలెం గ్రామానికి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలకు కారకులైన వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చోరీ కేసులో డ్రైవర్ అరెస్ట్

ప్రజాశక్తి-రేపల్లె

ఆటో విడి భాగాలను దొంగతనం చేసి విక్రయిస్తున్న దొంగను అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ విజయ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కారుమూరు గ్రామానికి చెందిన బోగాది నాగయ్య ఉరఫ్ నాగ మణికంఠ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. భట్టిప్రోలు మండలం రాచూరు గ్రామానికి చెందిన జొన్న సురేష్‌కు చెందిన ఆటోలకు నాగ మణికంఠ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వ్యసనాలకు అలవాటు పడిన నాగ మణికంఠ, సురేష్ ఆటోలకు సంబంధించి బ్యాటరీలు, టైర్లు, డిస్కులు, ఆడియో ప్లేయర్‌లను దొంగిలించాడు. మణికంఠ కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు గురువారం పెనుమూడి చెక్‌పోస్ట్ వద్ద నాగమణికంఠను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి నాలుగు ఆటో బ్యాటరీలు, రెండు టైర్లు, రెండు డిస్కులు, ఒక ఆడియో ప్లేయర్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపినట్లు సిఐ విజయచంద్ర తెలిపారు.

దూసుకొచ్చిన మృత్యువు

(మొదటిపేజీ తరువాయి)

అందుకున్న పెళ్లి పందిరిలోని బంధువులందరూ దాదాపు 200 మంది దాకా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతదేహాలను చూసి రోదించారు. టంగుటూరు ఎస్సై షేక్ ఖాదర్‌బాషా, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. బంధువులంతా మృతదేహాల వద్ద రోదిస్తుండటంతో మృతదేహాలను తరలించేందుకు ఎస్ఐ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దాదాపు రెండు గంటల తర్వాత మృతదేహాలను ఒంగోలు రిమ్స్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఎస్ఐ ఖాదర్‌బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

11న కలెక్టరేట్ వద్ద నిరసన

(మొదటిపేజీ తరువాయి)

పునరావాసంపై పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పబ్లిక్ రంగంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, విశాఖ జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాపితంగా ఇందుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నా చీమకుట్టినట్టు కూడా లేదని, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెడుతోందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు కోటేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పండుగలను ఆసరా చేసుకొని మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెడుతోందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరిచి.. కేంద్రం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచిందన్నారు. కొత్త ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేస్తూ కార్పొరేట్లకు దోచిపెడుతోందని విమర్శించారు. రాష్ట్రానికి, దేశ ప్రజలకు ద్రోహం చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి కేంద్ర నాయకుల పర్యటన పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని, ఈ నెల 11వ తేదీన విశాఖలో అమిత్‌షా పర్యటన సందర్భంగా నిరసన వ్యక్తం చేయాలని ప్రజలకు వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేశాయి. పార్టీలు, సంస్థలు రాష్ట్రాభివృద్ధిని కోరుకునే వారు ఈ పిలుపును బలపరచాలని కోరాయి. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఐ జిల్లా నాయకులు ఎం.వెంకట్రావు, పివిఆర్.చౌదరి పాల్గొన్నారు.

కుప్పలుతెప్పలుగా ఫైళ్లు.!

(మొదటిపేజీ తరువాయి)

వెనుక్కు పంపుతుంటారు. మళ్లీ దాన్ని సరిచేసి పంపాలి. వెంటనే తీరిక ఉండి సరిచేసి పంపితే ఈ ఫైలుకు మోక్షం కలుగుతుంది. లేకుంటే అక్కడే పడి ఉంటుంది. ఇలా కూలా చాలా ఫైళ్లు పెండింగులో పడతాయి. ఈ లోపు కొత్తగా వచ్చేవి చూస్తారు. పాతవి చూడాలంటే మళ్లీ నెలలు పడుతుంది. ఈ విభాగాలకు వెళ్లేటప్పుడు ఇక్కడే వాటిని అన్ని రకాలుగా సరిచేసి పంపుతారు. లేకుంటే తిరిగి వెనక్కి పంపుతారు. ఇక్కడకు జేసీ, కలెక్టర్ వద్దకు వెళ్లి వందల ఫైళ్లు క్లారిఫికేషన్ పేరుతో మళ్లీ తిరిగి వస్తుంటాయి. ఇలా ఫైళ్లు వందల సంఖ్యలో సెక్షన్లలో ఉంటాయి. జిల్లాలో ఫైళ్లు మిస్సింగ్‌పైనా కలెక్టర్ దినేష్‌కుమార్ వ్యాఖ్యలు చేశారు. ఈ జిల్లాలో ఫైళ్లు ఎక్కువగా మిస్సింగ్ అవుతుంటాయని విన్నానని, ఎందుకు అలా జరుగుతుందని ప్రశ్నించారు. 'ఫైళ్లు మిస్సింగ్ జరిగితే బాధ్యులపై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది? మీకు తెలుసా?' అని డిఆర్‌ఓ, ఏవోలను ప్రశ్నించారు. వాళ్లిద్దరూ తెలిసీతెలియనట్లుగా 'ఔను సార్..' అంటూ తలూపారు. అనంతరం కలెక్టర్ పలు కార్యాలయాలను పరిశీలించారు.

పేలిన ట్రాన్స్‌ఫార్మర్.. నిలిచిన వాహనాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల కేంద్రమైన పెద్దదోర్నాల పట్టణంలోని కెజీ రోడ్డులోని గిరిజన స్టోర్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ గురువారం రాత్రి పేలింది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో కర్నూలు, గుంటూరు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మంటలు ఆర్పేందుకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది కృషి చేశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆ ప్రాంతమంతా అంధకారంగా మారింది. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడడంతో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు పక్కల నివాసం ఉండే ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్

జనరల్ స్టోర్‌లో దొంగతనం

ప్రజాశక్తి-చీమకుర్తి: స్థానిక మెయిన్‌రోడ్డులో శ్రీనివాస జనరల్‌స్టోర్‌లో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు పగులగొట్టి రూ.90 వేల నగదు, రూ.1,10,000 విలువ చేసే బంగారం, వెండి వస్తువులు దొంగిలించుకు వెళ్లారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. శ్రీనివాస జనరల్ స్టోర్ యజమాని శిద్దా కృష్ణ చైతన్య బుధవారం రాత్రి 10 గంటల సమయంలో దుకాణం కట్టివేసి ఇంటికి వెళ్లాడు. తెల్లారాక గురువారం ఉదయం దుకాణం తెరిచిన కృష్ణ చైతన్యకు వెనుక నుంచి తలుపులు పగులగొట్టిన దృశ్యాలు చూసి, స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ జి రామిరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇఓఆర్‌డిగా శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-వేటపాలెం

సాధారణ బదిలీల్లో వేటపాలెం మండల పిఆర్ ఇఓఆర్‌డిగా సజ్జా శ్రీలక్ష్మి గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అక్రమ లేఅవుట్లు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తోటి ఉద్యోగులకు తనవంతు సహకారం అందించి మండల అభివృద్ధికి తోడ్పడతామని అన్నారు. వేటపాలెం గ్రామ పంచాయతీ సెక్రటరీ గా కర్లపాలెం నుంచి వచ్చిన రాజశేఖర్‌రెడ్డి జాయిన్ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న హరిబాబు ఉప్పుగుండూరుకు బదిలీ పై వెళ్లారు. పందిళ్లపల్లి పంచాయతీ సెక్రటరీగా సింగరాయకొండ కలికివాయి నుంచి గ్రేడ్-1 ప్రమోషన్‌పై పి శారద జాయినయ్యారు. ఇక్కడ పని చేస్తున్న టి వెంకటేశ్వర్లు చీరాల మండలం ఈపురుపాలెంకి బదిలీపై వెళ్లారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నక్కల వేణు చిన్నగంజాం బదిలీ అయ్యారు. ఇక్కడకు ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి సౌజన్య జాయిన్ అయ్యారు.

మహిళపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-అర్ధవీడు

మహిళపై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన బోగోలు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం.. బోగోలు గ్రామానికి చెందిన పోలమ్మ సహచర మహిళలతో కలిసి వెంకటరామిరెడ్డి అనే వ్యక్తిని తిట్టింది. దీంతో ఆగ్రహించిన వెంకటరామిరెడ్డి బహిర్భూమికి వెళ్తున్న పోలమ్మపై గొడ్డలితో దాడి చేశాడు. దీంతో పోలమ్మ కుడి భుజంపై తీవ్రంగా గాయమైంది. క్షతగాత్రురాలిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శుభకార్యానికి వచ్చి.. వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

శుభకార్యానికి వచ్చిన వృద్ధుడు విగతజీవుడై కనిపించాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో గురువారం వెలుగు చూసింది. అందిన సమాచారం మేరకు.. జరుగుమల్లి మండలం సాదువారిపాలెం గ్రామానికి చెందిన పాటిబండ్ల సుందరరావు(65) అనే వృద్ధుడు శుభకార్యం నేపథ్యంలో ఉప్పుగుండూరులోని తమ బంధువుల ఇంటికి బుధవారం వచ్చాడు. అయితే ఊరు బయట ఉన్న కాలువ వద్ద మృతిచెంది ఉన్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానికులు సచివాలయ మహిళ కానిస్టేబుల్ అలేఖ్యకు సమాచారం అందించారు. అలేఖ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి ఎస్ఐ హరిబాబుకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు సురేష్ ఉప్పుగుండూరు గ్రామానికి వచ్చి మృతుడు తమ తండ్రిగా గుర్తించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

జీవో 117తో పాఠశాల వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో గురువారం బాపట్ల కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో నాయకులు అన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు 2వ దశ నిరసన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీశివజ్యోతికి మెమోరాండం అందించారు. నాయకులు మాట్లాడుతూ జీఓ 117 వల్ల నష్టాలు, సిపిఎస్ రద్దు చేయాలని తదితర డిమాండ్లు ప్రభుత్వానికి తెలియచేయాలని బాపట్ల జిల్లా చైర్మన్ బడుగు శ్రీనివాస్ కోరారు. ఈ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కానిపక్షంలో ఉద్యమ కార్యచరణ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జనరల్ సిహెచ్‌టివి సురేష్, సీనియర్ నాయకులు చాంద్‌బాషా, జె వినయ్ కుమార్, అమర్నాథ్, విజయబాబు, కత్తుల శ్రీనివాసరావు, సుబ్బారావు, రవికాంత్, కృష్ణారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా మునెయ్య

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఈగ మునెయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. అలాగే ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎంగా మోహనరావు బాధ్యతలు తీసుకున్నట్లు ఎంఈఒ పులి లాజర్ తెలిపారు. అలాగే భట్టిప్రోలు మండల పరిషత్‌లో ఈఓపిఆర్ అండ్ ఆర్‌డిగా టి ఉషారాణి బాధ్యతలు చేపట్టారు. ఈమె నిజాంపట్నం నుంచి బదిలీపై భట్టిప్రోలుకు వచ్చారు. ఇప్పటి వరకు ఈఓఆర్‌డిగా పనిచేసిన చొప్పర శేఖర్‌బాబు వేమూరుకు బదిలీ అయ్యారు. ఇదిలావుండగా పల్లెకోన కార్యదర్శిగా పని చేసిన వివిడివి ప్రసాద్‌బాబు రేపల్లె మండలం కారుమూరు గ్రామానికి బదిలీ కాగా పెదపులివర్రు పంచాయతీ కార్యదర్శి ఎస్ రాజశేఖర్‌రెడ్డి చీరాల డివిజన్‌కు బదిలీ అయ్యారు. వెల్లటూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా కె అరుణ కుమారి బాధ్యతలు చేపట్టగా ఇక్కడ పనిచేసిన నిరీక్షణరావు అమృతలూరుకు బదిలీ అయ్యారు.

పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అద్దంకి

రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పండించిన పంటలకు మంచి ధర లభించే అవకాశం ఉందని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం మండలంలోని మణికేశ్వరం గ్రామం, సొసైటీ వారి ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు కొమ్ములు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపిపి సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గం స్థాయి నాయకులు, వివిధ హోదాలలో ఉన్న వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సాగర సంరక్షణే పర్యావరణానికి రక్ష

ప్రజాశక్తి-బాపట్ల

పర్యావరణాన్ని పరిరక్షించి పుడమిపై వాతావరణ సమతుల్యతను పరిరక్షించడంలో సముద్రాలు అద్భుతమైన పాత్రను పోషిస్తాయని బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జి రవీందర్ అన్నారు. గురువారం అంతర్జాతీయ సాగర దినోత్సవం సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో సాగర సంరక్షణ గోడప్రతులను ఆర్డీవో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ బొగ్గు పులుసు వాయువును శోషించుకుని, మానవాళికి ప్రాణవాయువును సముద్రాలు అందిస్తాయన్నారు.

మహా సాగరాలు సైతం భూగోళానికి ఊపిరితిత్తులు లాంటివన్నారు. సముద్రాలు జీవవైవిధ్యానికి పట్టుగొమ్మలన్నారు. భూతాపాన్ని కట్టడి చేయడానికి సముద్రాలు విశేషంగా దోహదపడతాయి. మానవాళికి మహోపకారం చేసే సముద్రాలను మనం ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం చేస్తున్నామన్నారు. నిమిషానికి టన్నులకొద్దీ వ్యర్థాలు సముద్రంలో కలుస్తున్నాయన్నారు. దీనివల్ల సముద్ర జీవులకు ఎంతో హాని కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు సముద్ర జలాలు కలుషితాన్ని నిలువరించాలన్నారు. సముద్ర జలాలు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్‌డిఒ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్

సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణం, నాగేంద్ర

బాపట్లలో ప్రచార జాతాలో మాట్లాడుతున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, చీరాలలో ప్రచార జాతాలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె నాగభూషణం

ప్రజాశక్తి-బాపట్ల

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బాపట్ల వచ్చిన రాష్ట్ర జాతా సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ నేటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. ఇంజనీరింగ్ సిబ్బందికి స్కిల్ సెమీ స్కిల్ రూపంలో వేతనాలు ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో పెద్దఎత్తున సేవలందించిన మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. బాపట్ల పురపాలక సంఘంలో జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, బాపట్ల మున్సిపల్ యూనియన్ నాయకులు అంకారావు, హరిబాబు, ప్రమీల, సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు బి తిరుమలరెడ్డి, ఎం కుమార్, జె శామ్యూల్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

రేపల్లె: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో మే 31వ తేదీ నుంచి జరుగుతున్న ప్రచార యాత్ర గురువారం పట్టణానికి చేరుకుంది. హిందూపురం నుంచి వస్తున్న ప్రచార బస్ యాత్ర రేపల్లె వచ్చిన సందర్భంగా మున్సిపల్ కార్మికులు రాష్ట్ర నాయకత్వానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రెల్లి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 120 మున్సిపల్ పట్టణాల్లో, కార్పొరేషన్లలో ప్రచార జాతాలు నిర్వహించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. సిఐటియు రాష్ట్ర నాయకులు వై నేతాజీ మాట్లాడుతూ 40 వేల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు ఉంటే వారిని అప్కాస్ బోర్డులో చేర్చి పర్మినెంట్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా మోసపూరితంగా 5 సంవత్సరాల నిబంధన పెట్టి కొంతమంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్లు మంత్రివర్గంలో ప్రకటించటం దారుణమని అన్నారు. సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కారోనా సమయంలో పేషెంట్లకు సేవలు అందించేందుకు ప్రభుత్వం కోవిడ్ వారియర్స్‌ను నియమించిందన్నారు. వారు ప్రాణాలకు తెగించి సేవలు అందించినా, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. 2024 ఎన్నికల ముందే ప్రతి కార్మికుడిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులను స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జాని, దుర్గ, నారాయణ, వీరాస్వామి, రబ్బాని, రాజ్యలక్ష్మి, లత, కె ఆశీర్వాదం, కె రమేష్ పాల్గొన్నారు.

చీరాల: రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె నాగభూషణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రాష్ట్ర ప్రచార జాతా గురువారం చీరాల మునిసిపల్ కార్యాలయ సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె నాగభూషణం మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సమ్మె చేసేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని, వారికి హెల్త్ అలవెన్స్‌లు కూడా అమలు చేయాలని కోరారు. క్లాప్ ఆటోడ్రైవర్లకు కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని అన్నారు. పట్టణాల విస్తరణకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో ఎన్నిసార్లు చర్చించినా ప్రభుత్వం వైపు నుంచి స్పందనలేదని అన్నారు. అంతేకాకుండా కార్మికులకు ఇచ్చే యూనిఫామ్, చెప్పులు, సబ్బులతో పాటు పనిముట్లు కూడా ఇవ్వడంలేదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె నాగేంద్ర, సిఐటియు చీరాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబూరావు, ఎం వసంతరావు, పి కొండయ్య, మునిసిపల్ వర్కర్స్ నాయకులు ఎన్ రాజు, ఎం శంకర్, కె గోపీ, బి రాంబాబు, డి సామేలు, బి కుమారి, జి కోటేశ్వరి, డి రాజేశ్వరి, వసంత, తిరుపతమ్మ పాల్గొన్నారు.

పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కొల్లూరు: కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి గ్రామంలో ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పసుపు కొనుగోలు కేంద్రం గురువారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలకు పండిన పసుపు కల్లాల్లోనే తడిసిపోవడం, పసుపునకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అందువల్ల ప్రభుత్వమే పసుపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, బయట మార్కెట్లో క్వింటా రూ.5,500 పలుకుతుంటే ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుకు గిట్టుబాటు ధర కలిగే విధంగా క్వింటా రూ.6,850కి కొంటుందని తెలిపారు. దోనేపూడి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో, మండలంలోని కొటికలపూడి గ్రామంలో ఉచిత పశువైద్యశిబిరం, బొమ్మినేని వెంకటరావు సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏడీ ఎం మోహనరావు, పశువైద్యులు డాక్టర్ వెంకటరావు, డాక్టర్ సైదయ్య, సిబ్బంది పాల్గొన్నారు. రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ సభ్యులు షేక్ మహమ్మద్ రఫీ, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు. ఈ శిబిరంలో పలు రకాల పశువులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడి మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ జీవితంలో ఆర్థిక అవసరాలకు పశు పోషణ ఎంతో ముఖ్యమైనదన్నారు. పశువులను మనం జాగ్రత్తగా పోషించాలని, ఇటువంటి శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

19న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఏపి చేనేత కార్మిక ఐక్య కార్యాచరణ కమిటీ గురువారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏపి చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత సొసైటీ, మాస్టర్ వీవర్ల వద్ద నిల్వ ఉన్న లక్షలాది రూపాయల వస్త్ర నిల్వలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి 11 రకాల రిజర్వేషన్లు అమలు చేయాలని, రంగులు, రసాయనాలు ధరలు స్థిరీకరించి, చేనేతపై జిఎస్‌టిని ఎత్తివేసి సొసైటీలకు రావలసిన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి చేపట్టిన ధర్నాలో చేనేత, దాని అనుబంధ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు దీపాల సత్యనారాయణ, శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు బట్టు నాగ మల్లేశ్వరరావు, ఏఐటియుసి అనుబంధ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గొట్టుముక్కల బాలాజీ, దొంతు శ్రీనివాసరావు, వెంకట్రావు తదితరులు ఉన్నారు.

కౌలు రైతుకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

పంట సాగుదారు చట్టం 2019 ప్రకారం భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించాలని కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు తోడేటి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీన మంగళగిరిలోని భూ పరిపాలన రాష్ట్ర కార్యాలయం వద్ద చేపట్టే రాయబార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన జీపు జాతా గురువారం వేమూరు నియోజకవర్గంలో పర్యటించింది. దీనిలో భాగంగా భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో జరిగిన జాతాలో సురేష్ మాట్లాడుతూ రైతు ఆమోదంతోనే కౌలు కార్డు మంజూరు చేయాలని చట్టం చేయటంతో కౌలు రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రైతు భరోసా, బ్యాంక్ రుణాలు, పంట నష్టపరిహారం, బీమా, ఎరువులు, పురుగు మందులు పొందటానికి ఈ క్రాప్ అవసరమైన దృష్ట్యా కౌలు కార్డులు తప్పనిసరి అయ్యిందని, కార్డులు లేనివారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జి నాగరాజు, జంపాని వెంకట ప్రసాద్, గొల్ల రాంబాబు, మునిపల్లి కోటేశ్వరరావు, తోకల బసవయ్య తదితరులు ఉన్నారు.

యాంత్రీకరణతో వ్యవసాయం కనుమరుగు

- కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకష్ణమూర్తి
- నాగులుప్పలపాడు చేరిన జీపు జాతా

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

యాంత్రీకరణతో వ్యవసాయం కనుమరుగైయ్యే పరిస్థితి నెల కొన్నట్లు కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకష్ణ మూర్తి తెలిపారు. కౌలు రైతు చట్టం, కౌలు రైతు గుర్తింపు కార్డుకు భూ యజమాని సంతకం తొలిగించాలని కోరుతూ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు నుంచి చేపట్టిన జీపుజాత గురువారం నాగులుప్పలపాడుకు చేరింది. ఈ జాతకు కౌలు రైతులు సాదరంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కౌలురైతు సంఘం జాల్లా అధ్యక్షుడు ఎస్‌కె. మాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వై.రాధాకష్ణ మూర్తి మాట్లాడుతూ 2011లో వామపక్షాల ఒత్తిడి ఫలితంగా సాధించిన జీవో ప్రకారం కౌలురైతులే గుర్తింపు కార్డుల ద్వారా రుణాలు,నష్టపరిహారం పొందినట్లు తెలిపారు. మోడీ అధికారం లోకి వచ్చిన తరువాత 2019లో కౌలు రైతు గుర్తింపు కార్డులకు భూయజమాని సంతకం కావాలని నిబంధన పెట్టినట్లు తెలిపారు. దీంతో గుర్తిపు కార్డులు రాక రుణాలు పొందలేక అధిక వడ్డీలకు ప్రయివేట్ వ్యక్తులవద్ద అప్పులు చేయడం వలన నష్టాల పాలై కౌలు రైతులు వ్యవసాయానికి దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. అందులో 15 లక్షల మంది అసలు భూమిలేని వారేనన్నారు. వారికి గుర్తింపు కార్డులు లేక రైతు భరోసాకు నోచుకోవడంలేదన్నారు ఇక్రాప్ కూడా నమోదు కావడం లేదన్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చుచేస్తుందన్నారు. అందులో 5శాతం మాత్రమే కౌలు రైతులకు దక్కుతుందన్నారు. మిగిలిన మొత్తం భూ యజమానులకే దక్కుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాని చెప్పిన ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో లక్షలాది మంది కౌలు రైతుల ఆత్మహత్యలకు పాల్పడినట్లు తెలిపారు. రైతుల ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కౌలు రైతులకు రైతుభరోసా రూ.25 వేలకు పెంచాలన్నారు. కేరళ తరహాలో రుణవిముక్తి చట్టాన్ని అమలు చేసి కౌలు,సన్న,చిన్నకారు రైతుల రుణాలు రద్దు చేయాలన్నారు రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కౌలు రైతుసంఘం జాతాకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. భూ యజమానులు వ్యవసాయానికి దూరమైన తరువాత దళితులు ఎక్కువ మంది కౌలు రైతులుగా వ్యవసాయం చేస్తున్నారన్నారు వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జె. జయంతి బాబు మాట్లాడుతూ 70 శాతం మంది కౌలు రైతు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల కారణంగా వారు గుర్తింపు కార్డులకు నోచడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మిపతి, రైతు సంఘం మండల అధ్యక్షుడు జి.బసవపున్నయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు టి.శ్రీకాంత్, రావెళ్ళ వెంకట్రావు, ఎం. ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పామూరు

చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు విజ్ఞానం, వినోదం, వికాసం పేరుతో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ గురువారంతో ముగిసింది. ముగింపు సందర్భంగా విద్యార్థులు సమ్మర్ క్యాంపులో తాము నేర్చుకున్న దేశభక్తి గేయాలు, పొడుపు కథలు, కథలు, ఆటలు పాటలు, డ్యాన్స్, మ్యాజిక్‌ను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ టి. చెన్న కష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు వేసవి వినోదంలో ఉత్సాహపూరితంగా పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జె.వెంకటేష్ , కె. శంకర్, క్యాంపు నిర్వహకులు బి. పరిమళాదేవి, సయ్యద్ షమ్మి. రమీజా, ఖాదరున్నీసా, అంకమ్మ పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఎమ్మెల్యే బాలినేని ప్రత్యేక పూజలు

టంగుటూరు : మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రావూరి స్నేహ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి మండల అధ్యక్షులు సూదనగుంట శ్రీహరిరావు, నాయకులు సూదనగుంట నారాయణ, రావూరి ప్రవీణ్, సోమేపల్లి మురళీకష్ణ, తక్కెళ్ళపాటి సుధాకర్ పాల్గొన్నారు. అదేవిధంగా పిడిసిపి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నూతన భవనాలను ప్రారంభించిస్తున్న మంత్రి సురేష్

నూతన భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులోనున్న రెయిన్ బో హైస్కూల్‌కు యాజమాన్యం నూతన భవనాలు నిర్మించారు. ఆ భవనాలను రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గురువారం ప్రారంభించారు. పాఠశాలలో ఉన్న వసతులు, సౌకర్యాలను ఆ పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దివంగత దొంతా చలమారావు ఈ ప్రాంతంలోవ్యాయమా ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఎందరికో తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లోనే నడుస్తున్న దొంతా కిరణ్ గౌడ్, దొంతా కిశోర్ గౌడ్‌లు అన్ని వసతులతో పాఠశాలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సరంచులు రామావత్ అరుణాబాయి, ఏకుల జయమ్మ ముసలారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, పాఠశాల చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్, కరస్పాండెంట్ దొంతా కిశోర్ గౌడ్, ప్రిన్సిపాల్ దొంతా నిఖిల గౌడ్, ఇన్‌ఛార్జి తహశీల్దారు దాసు, ఎంఇఒ ఆంజనేయులు, ఎస్ఐ కోటయ్య పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-చీమకుర్తి

విద్యుత్ అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. విద్యుత్ విజిలెన్స్ ఇ తోటశ్రీనివాసరావు, దర్శి డివిజన్ ఇఇ కరీమ్ ఆధ్వర్యంలో 38 బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. వివిధ రూపాల్లో విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి రూ. 5,12,000 జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమంలో పొదిలి డిఇఇ కె. శ్రీనివాస్, దర్శి డిఇఇ కె. పిచ్చయ్య, చీమకుర్తి డిఇఇ డి. వెంకటకృష్ణారెడ్డి, ఎఇ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దళారుల బారి నుంచి ..

సుబాబుల్ రైతులను కాపాడాలి

ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు

సుబాబుల్ కర్రను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

దళారుల బారి నుంచి సుబాబుల్ రైతులను కాపాడాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నిప్పట్లపాడు గ్రామంలో దళారుల బారిన పడిన రైతులను రైతు సంఘం నాయకుల బృందం గురువారం కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ గత నాలుగైదు ఏళ్లగా ప్రభుత్వాలు పట్టించుకోనందున సుబాబుల్ రైతులను పేపరు మిల్లులు నిర్వాహకులు , దళారులు దోచుకుంటున్నట్లు తెలిపారు. పాదయాత్ర సమయంలో సుబాబుల్ టన్ను రూ.5వేల వంతున కొనుగోలు చేయిస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విషయం గురించి పట్టించు కోలేదన్నారు.క్రమంగా సుబాబుల్ సాగు తగ్గుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల పేపరు మిల్లుల నిర్వాహకులు కొద్దిగా రేటు పెంచినట్లు తెలిపారు. ఇటీవల నిప్పట్లపాడులో రైతులు సుబాబుల్ అమ్ముకోకుండా దళారులు అడ్డుకున్నట్లు తెలిపారు. నిప్పట్లపాడు గ్రామానికి చెందిన మువ్వా మాలకొండయ్య, మువ్వా మహేంద్ర సుబాబుల్ తోటలను నల్లూరి నరసింహారావు, నల్లూరి వెంకటేశ్వర్లు, పోతినేని తిరుపతిస్వామి అనే దళారులు కొనుగోలుకు చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. వారు అడిగిన రేటు నచ్చక రైతులు మువ్వా మాలకొండయ్య, మహేంద్ర వేరేవారికి అమ్ముకోవడానికి ట్రాక్టర్‌కు లోడ్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో దళారులు ట్రాక్టర్‌కు లోడ్ చేసిన సుబాబుల్ కర్రను అన్‌లోడ్ చేయించినట్లు తెలిపారు. సుబాబుల్ రైతులపై దౌర్జాన్యానికి పాల్పడుతున్న నల్లూరి నరసింహారావు, నల్లూరి వెంకటేశ్వర్లు, పోతినేని తిరుపతి స్వామిపై చర్యలు తీసుకోవాలన్నారు. వారిని ప్రోత్సహిస్తున్న డీలర్ ఆర్డర్లు రద్దు చేయాలని ,రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆదినారాయణ, రైతులు మువ్వా మధు, సురేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

రాష్ట్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పామూరు

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్ తెలిపారు. పట్టణంలోని షాదీఖానాలో అభివృద్ధి పనులను గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూ. 10 లక్షలతో షాదీఖానాను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగసాని లక్ష్మీ, వైసిపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు, ఉప సర్పంచి యాదాల వెంకట సాయికిరణ్, సీనియర్ నాయకుడు కల్లూరి రామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు పువ్వాడ వెంకట సుజాత రాంబాబు, వైస్ ఎంపిపి షేక్ రషీద్, కో ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, కనిగిరి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా, ఎంపిటిసిలు షేక్ అబ్దుల్, నాయబ్ రసూల్, షరీఫ్, షేక్ షంషేర్, షేక్ జిలాని, సలాం, కాజా మొహిద్దిన్, హాజి మల్లాన్, దండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

55 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని కట్టావారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 810 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 755 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 55 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.212, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.209.48 పైసలు పలికింది.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-పొదిలి

రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని దర్శి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. బాలాజీ నాయక్ తెలిపారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఒ ఎస్‌కె. జైను లాబ్దిన్, ఎఇఒలు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-సిఎస్.పురం

కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో టిడిపి నియోజకవర్గ స్థాయి విస్తతస్థాయి సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌చార్జి డాక్టర్.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సిఎస్‌పురం మండల పరిలోని టిడిపి గ్రామ అధ్యక్షులు, సిఎస్‌పురం పట్టణ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ ఇన్‌చార్జులు, ఐటిడిపి సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

11న ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలోని ఆదర్శ పాఠశాలలో ఆరవతరగతిలో ప్రవేశానికి ఈనెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమణయ్య తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 11న ఉదయం 10 గంటలనుంచి 12 గంటల వరకూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులుతమ హాల్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నారాయణరావు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు, పోరంభోకు ,వాగు పోరంబోకు భూములను ఎవరైనా ఆక్రమిస్తే గుర్తించి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అక్రమ నిర్మాణాలు చేపట్టేవారిని గుర్తించి నోటీసులు ఇవ్వాలని అధజకారులకు సూచించారు.

డీప్ బోరు వద్ద నీరు పట్టుకుంటున్న మహిళలు

వెంకటాద్రిపాలెంలో దాహం కేకలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం పంచాయతీలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. నీటి కోసం ప్రజలు బారులు తీశారు. పంచాయతీ పరిధిలో చెంచుగూడెం,ఎస్‌సి కాలనీ వాసులకు నీటి కష్టాలు అధికంగా ఉన్నాయి. డీప్‌బోర్లు మొరా యించాయి. చేతి పంపులు పని చేయడం లేదు. దీంతో స్థానికులు బిందెలు పట్టుకొని దేవాలయం సమీపంలోని డీప్ బోరు వద్ద బారులు తీరుతున్నారు. గంటలు కొద్ది నిరీక్షిస్తూ నీళ్ల పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని నీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

మండల పరిధిలోని ఏరువారి పల్లిలో రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ చితలచెరువు సత్య నారాయణరెడ్డి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గురువారం ప్రారం భించారు. ఈ పోటీలను మూలె గోపాల్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20,116 దాత వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, దిత్వీయ బహుమతి రూ.10,116 దాతలు మేడం పుల్లారెడ్డి, మస్తాన్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక 12వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి వివక్ష లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ షేక్ ఫాతిమా, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు షేక్ కరీంబాషా, డి.బాబి, గుండారెడ్డి శ్రీనివాసరెడ్డి, రవి, మహిళా నాయకురాలు రోజ్ లిడియా, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర భారతి పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుస్తకావిష్కరణలో ప్రిన్సిపల్, అధ్యాపకులు

యర్రగొండపాలెం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో దేవులపల్లి విశ్వనాథం రచించిన స్వతంత్ర భారతి పుస్తకావిష్కరణ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీధర్ నాయుడు పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర భారతి కావ్యం తల్లి కొడుకుల సంభాషణ రూపంలో ఉంటుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యా నంతరం భారతదేశంలో ప్రజలాశించినంత పురోభివద్ధి జరగని విషయాన్ని హద్యంగా కవి వర్ణించారని పేర్కొన్నారు. సమకాలీన సమాజంలోని రుగ్మతలను తొలగించి, అందరూ సమైక్యంగా దేశం కోసం పాటు పడాలనే అభ్యుదయవాది దేవులపల్లి విశ్వనాథం అని పేర్కొన్నారు. స్వతంత్ర భారతి పుస్తక రచయిత దేవులపల్లి విశ్వనాథం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు ఆశించిన మార్పులు రాలేదని, సంస్కతి సంప్రదాయాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం రచయిత దేవులపల్లి విశ్వనాథంను కళాశాల సిబ్బంది సన్మా నించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసాచార్యులు, రామకోటయ్య, ప్రదీప్, సుజాతమ్మ, శ్రీనివాసులు, విజయ నాయక్, వేంకటేశ్వరరెడ్డి, వలరాజు, రాజా నాయక్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి -జరుగుమల్లి

మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో నవులూరి రవి శంకరరావు, శారద దంపతుల కుమారుడు మహేష్ వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపి ఎమ్మెల్యే డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొని వరుడు మహేష్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి బత్తిన పూర్ణ చంద్రరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, వట్టిగుంట శివాజి, కొమ్మాలపాటి కృష్ణ, చదలవాడ బ్రహ్మేంద్రం, పోటు శ్రీనివాస మురళి పాల్గొన్నారు.

సిఎస్.పురం : మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన కాలువ నరసయ్య సోదరుడి వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి షేక్.బుజ్జి, ఉప సర్పంచి టి.బాబూరావు, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, కెవిఎన్‌ఎల్ స్కూల్ చైర్మన్ ఇరగని చలపతిరావు, బలబద్ర జాను, ఏసురత్నం, కాశయ్య, రాజారత్నం, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే స్వామి

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

హనుమంతునిపాడు: మండల పరిధిలోని హాజీపురం గ్రామానికి చెందిన పెదయోగయ్య కుమార్తె వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, నాయకులు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, మురహరి నరసయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

వెలిగండ్ల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం నిర్వహించిన పలు వివాహ కార్యక్రమంలో టిడిపి కనిగిరి నియోజక ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. తొలుత ఇమ్మడి చెరువు గ్రామంలో తోకల బాలయ్య ఇంట్లో నిర్వహించిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పద్మాపురం గ్రామంలో టిడిపి నాయకులు అక్కి వెంకట్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఇంద్రభూపాల్‌రెడ్డి, గోనా ప్రతాప్, గవదగట్ల హరి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, బత్తుల తిరుపతిరెడ్డి, గవదకట్ల మాలకొండయ్య పాల్గొన్నారు.

కౌలు రైతు చట్టాన్ని సవరించాల్సిందే

కోటి మంది కౌలు రైతుల జీవితాలు కాపాడాల్సిందే ● కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణమూర్తి

ప్రజాశక్తి-పంగులూరు

వ్యవసాయం భారమైన, కౌలు వ్యవసాయాన్ని వృత్తిగా చేసుకుని పంటలు పండించి, పది మందిని బతికిస్తున్న కౌలు రైతును కాపాడాలంటే, పంట సాగు హక్కు పత్రాన్ని భూ యజమాని సంతకంతో పని లేకుండా కౌలు రైతుకు ఇవ్వాలని, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణమూర్తి అన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర జాతా గురువారం బాపట్ల జిల్లా చేరింది. జిల్లాలోని రాచపూడి, కొణికి, వంకాయలపాడు, పర్చూరు గ్రామాల్లో జాతా పర్యటించింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఎన్ని నష్టాలు వచ్చినా కౌలు రైతు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని, అలాంటి రైతును బ్రతికించుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపైన ఉందని రాధాకృష్ణ అన్నారు. కౌలు రైతును కాపాడుకోవడం అంటే, ఈ రాష్ట్రంలో కోటి మందిని కాపాడుకోవటమేనని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల రాకతో వ్యవసాయం నష్టాలు పాలై, భూ యజమానులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని, అప్పటివరకు కూలి నాలి చేసుకునే దళితులు, బలహీన వర్గాలు, ఇతర పేదలు కౌలు వ్యవసాయానికి వచ్చి కౌలు రైతులుగా మారిపోయారని అన్నారు. ధరలు పెరగటం, రుణ పరపతి లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంటల బీమా నష్టపరిహారాలు ప్రభుత్వం నుంచి తగినంతగా రాకపోవడంతో, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం గతంలో ఉన్న కౌలు చట్టాలను ఒక కలం పోటుతో రద్దు చేసిందని, భూ యజమాని సంతకం ఉంటేనే కౌలు కార్డులు ఇస్తామనే నిబంధన చేర్చిందని రాధాకృష్ణమూర్తి విమర్శించారు. భూ యజమానులు కౌలు రైతులకు కౌలు కార్డ్ ఇవ్వటానికి గాని, సంతకం పెట్టడానికి గాని ముందుకు రాకపోవడంతో నిజమైన కౌలు రైతులు సిసిఆర్ కార్డులు పొందలేకపోతున్నారని అన్నారు. సిసిఆర్ కార్డులు లేకపోవడం వలన పంట రుణాలు, పంట నష్టపరిహారాలు పంటల బీమా, రైతు భరోసా, ఈ-క్రాపు, వంటివి కౌలు రైతు పొందలేకపోతున్నారన్నారు. కౌలు రైతు వ్యవసాయం చేయాలంటే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు లక్షణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కూడా కేరళ తరహా రుణ విముక్తి చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలోని కౌలు రైతు, చిన్న, సన్నకారు రైతుల రుణాలన్నీ రద్దు చేయాలని, దేవదాయ భూముల కౌలు రైతులందరికీ కార్డులు, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 13 నెలల పాటు జరిగిన ఢిల్లీ రైతుల పోరాటం, నాసిక్ నుంచి ముంబై వరకు జరిగిన రైతుల లాంగ్ మార్చ్, ఇంకా అనేక రైతుల పోరాటాలు స్ఫూర్తితో, కౌలు చట్ట సవరణకు భూమి యజమాని సంతకం తొలగించే వరకు కౌలు రైతులంతా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్‌బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, రైతు సంఘం నాయకులు గోవిందరెడ్డి, మల్లారెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు భాను ప్రకాష్, పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వ్యవసాయ రుణాలతో పాటు రైతు భరోసా సౌకర్యాన్ని కల్పించాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాచపూడి గ్రామానికి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రచార జాతా వచ్చింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలు వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయని, తద్వారా రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు, రైతును బతికించుకు నేందుకు రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ఉమ్మడిగా ఉద్యమాలు నిర్వహించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాయని వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మోంద్రు ఆంజనేయులు, ప్రకాశం జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: కౌలు రైతుల జీవితాలను రాష్ట్ర ప్రభుత్వం కాపాడవలసిందేనని కౌలు రైతుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. పర్చూరులో గురువారం కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామసభల ద్వారానే కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలు రైతుల పేరుతోనే ఈ క్రాపింగ్ చేయాలని, కౌలు రైతులకు పంట రుణాలు, బీమా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న విజయవాడ నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా మంగళగిరి వరకు జరుగు రాయబార కార్యక్రమంలో వేలాదిమంది రైతులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, బాపట్ల జిల్లా కార్యదర్శి వినోద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, ఎం వెంకటసుబ్బయ్య, సిఐటియు శ్రీనివాసు, బి చిన్నదాసు, జిల్లా రైతు సంఘం నాయకులు బండి శంకరయ్య, మల్లారెడ్డి, రాజారావు, ఎం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పంగులూరులో కౌలు రైతు సంఘం జాతాలో మాట్లాడుతున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణమూర్తి, మేదరమెట్లలో కౌలు రైతు సమస్యలను వివరిస్తున్న నాయకులు

పర్చూరులో సమావేశంలో మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి

మండల రెండో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పాలెపోగు రమాదేవికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆర్డీవో సరోజిని

రెండో ఉపాధ్యక్షురాలికి ధ్రువపత్రం

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు మండల రెండో ఉపాధ్యక్షులుగా, మక్కెనవారిపాలెం గ్రామ ఎంపీటీసీ పాలెపోగు రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో సరోజిని ప్రకటించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో జరిగిన రెండో ఉపాధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. 17 మంది ప్రాదేశిక సభ్యులకు గాను, గతంలో సంతమాగులూరు ఎంపీటీసీకి అట్లా చిన వెంకటరెడ్డి రాజీనామా చేశారు. ప్రస్తుతం 16 మంది సభ్యులు ఉన్నారు. 16 మంది సభ్యులలో 13 మంది సభ్యులు మాత్రమే ఉపాధ్యక్ష ఎన్నికల్లో పాల్గొన్నారు. ఏల్చూరు ఎంపీటీసీ సభ్యులు ఒరుగంటి కోటిరెడ్డి, మలిరెడ్డి రమాదేవి, కుందుర్రు ఎంపీటీసీ సభ్యురాలు తిరుపతమ్మ ఈ ఎన్నికలకు గైర్హాజరైనారు. మామిళ్లపల్లి ఎంపీటీసీ సభ్యులు గడిపూడి విజయభాస్కర్ రమాదేవిని ప్రతిపాదించగా, కామేపల్లి గ్రామ ఎంపీటీసీ సభ్యులు మోదేపల్లి శ్రీనివాసరావు రమాదేవిని బలపరిచారు. దీంతో పాలెపోగు రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్ణయించి ధ్రువీకరణ పత్రాన్ని ఆర్డీవో సరోజిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లక్ష్మీదేవి, మండల ప్రత్యేక అధికారి రాజేష్, తహశీల్దారు అశోక్‌వర్ధన్, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో, ఎస్ఐ ఎంవి శివకుమార్ బందోబస్తు నిర్వహించారు.

ఉప సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-కారంచేడు: మండలంలోని జరుబులవారిపాలెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక జరిగింది. గురువారం జరిగిన ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా మండల విద్యాశాఖ అధికారి ఎంవి సత్యనారాయణ వ్యవహరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నిక కార్యక్రమం సందర్భంగా తెలగతోటి చంద్రమ్మ ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఉపసర్పంచికి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్ కారంచేడు పంచాయతీ కార్యదర్శి అంజయ్య స్థానిక సర్పంచి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చట్టప్రకారం నడుచుకోవాలి: డీఎంహెచ్‌వో

ప్రజాశక్తి-చీరాల: పట్టణంలోని హాస్పిటల్స్‌లో ఉన్న స్కాన్ సెంటర్స్ అన్నీ పిసిపి, ఎన్‌డిటి చట్టం ప్రకారం నడుచుకోవాలని, అటువంటి నియమాలను పాటించని స్కాన్ సెంటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు హాస్పిటల్లో ఉన్న స్కాన్ సెంటర్ విభాగాలను జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లుతో కలిసి ఆమె స్వయంగా పరిశీలించారు. చీరాల పట్టణం లోని శంకర్ లాప్రోస్కోపీ అండ్ ఇన్ఫెర్టిలిటీ సెంటర్, ప్రేమ హార్ట్ హాస్పిటల్స్ రెండింటిలో అందించే సేవలు, కావలసిన పరికరాలు అందుబాటులో ఉన్న అన్నింటినీ పరిశీలించినట్లు తెలిపారు. రెండు సెంటర్స్‌లోని స్కానింగ్ మిషన్లను పరిశీలించారు. శంకర్ లాప్రోస్కోపీ సెంటర్ హాస్పిటల్‌లో రెండు స్కానింగ్ మిషన్లు, ప్రేమ హాస్పిటల్‌లో ఒక స్కానింగ్ మిషన్ అధికారికంగా రిజిస్టర్ చేయించుకుని ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని హాస్పిటల్స్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం స్కాన్ సెంటర్స్ అన్ని పిసిపి, ఎన్‌డిటి చట్టం ప్రకారం కింద నడుచుకోవాలని అన్నారు. కావున స్కాన్ సెంటర్ ఉన్న వైద్యులందరూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

స్కానింగ్ పరికరాన్ని పరిశీలిస్తున్న నోడల్ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు

'ఏరువాక'లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఏరువాకలో పాల్గొన్న ఎమ్మెల్యే కోన

బాపట్ల మండలం వెస్ట్ పిన్నిబోయినవారిపాలెంలో గురువారం జరిగిన ఏరువాక కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. సందర్భంగా ట్రాక్టర్‌తో దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు పంటలు వేసి మంచి దిగుబడి సాధించాలని అన్నారు. రైతులకు వైసిపి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు, మండల ఉపాధ్యక్షుడు, పేరలి ఎంపిటిసి కాగిత బుల్లయ్య, షేక్ సుభాని, మాజీ ఎంపీటీసీ గొర్రెముచ్చు మీరయ్య పాల్గొన్నారు.

పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

పశు బీమా.. పాడి రైతులకు ధీమా

ప్రజాశక్తి-చిన్నగంజాం

పాడి రైతులకు పశుబీమా పథకం భరోసా కల్పిస్తున్నదని, పశుపోషకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ముద్దు హనుమంతరావు అన్నారు. మండలంలోని చింతగుంపల్లిలో గురువారం పశు సంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 110 పశువులకు సాధారణ చికిత్సలు, గర్భకోశ వ్యాధులు, నట్టల నివారణకు సంబంధించిన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు పశు గ్రాస విత్తనాలు, మేలైన పశుయాజమాన్యం, దూడల పెంపకం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్స్ సజ్జ చిట్టిబాబు, టి శివారెడ్డి, బి కిరణ్ కుమార్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ పి రత్నకుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

హెచ్‌ఎంగా తోట వెంకటరాజు

ప్రజాశక్తి-కర్లపాలెం

మండలంలోని చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బదిలీలలో భాగంగా తోట వెంకటరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. వెంకటరాజు గతంలో లంకెవానిదిబ్బలో విధులు నిర్వహించారు. చింతాయపాలెంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావును పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో నూతన హెచ్‌ఎమ్‌కు ఎన్‌సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా గణపవరం హెచ్‌ఎంగా శ్రీనివాసరావు వచ్చారు. గణపవరంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎం లక్ష్మీ సామ్రాజ్యం ముత్తాయపాలెం వెళ్లారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు వ్యాయామ ఉపాధ్యాయులు మద్దెన గోపి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేసి..

ఓపీఎస్ అమలుచేయాలి

యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సిపిఎస్)ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో వారంలో సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తానన్న వాగ్దానంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడిచినా సిపిఎస్‌ను రద్దు చేయకపోగా జిపిఎస్ అమలుకు కేబినేట్ ఆమోదం తెల్పడాన్ని యుటిఎఫ్ జిల్లా శాఖ ఖండిస్తోందన్నారు. సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలు తీసుకోకుండా పైపై మెరుగులు దిద్ది జిపిఎస్‌ను అమలు చేయాలనటం మోసపూరితమన్నారు. జిపిఎస్ నిర్ణయంతో లక్షలాది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబ భవిష్యత్తుకు సమాధి కట్టడమేనన్నారు. జిపిఎస్ ద్వారా ఆఖరి నెల జీతంలో 50 శాతం పెన్షన్, ప్రతి ఆరు నెలలకొకసారి డిఏ, డిఆర్‌లు ఇస్తామని, ఉద్యోగ విరమణ చేసిన తరువాత పూర్తి భద్రత వస్తుందని నమ్మబలుకుతున్నారని పేర్కొన్నారు. ఓపిఎస్‌తో వచ్చే చాలా ప్రయోజనాలు జిపిఎస్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయులు నష్టపోతారన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కూడగట్టి ఓపిఎస్‌ను సాధించుకుంటామన్నారు. ప్రభుత్వం మరలా పరిశీలించి ఇచ్చిన హామీ మేరకు జిపిఎస్ అమలును ఉపసంహరించుకోవాలని, ఓపిఎస్‌ను అమలు చేయాలని వారు కోరారు.

వైసిపి కార్యాలయానికి నోటీసులు

- రూ.3 లక్షలకు పైగా మున్సిపాలిటీకి పన్ను బకాయి
- సుమారు 18 నెలలుగా కట్టని పన్ను
- చర్చనీయాంశమైన ఆమంచి వైసిపి కార్యాలయం

వైసిపి కార్యాలయానికి నోటీసు అంటిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చీరాల

సాధారణ ప్రజలు మున్సిపల్ పన్ను చెల్లించకపోతే నోటీసులతో భయభ్రాంతులకు గురి చేసే మున్సిపల్ అధికారులు వైసిపి కార్యాలయానికి లక్షల్లో బకాయి ఉన్నప్పటికీ చూసీ చూడనట్లు వదిలేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో వైసిపి కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కష్ణమోహన్ పార్టీ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు సదరు షాపులను వైసీపీ కార్యాలయంగా అప్పట్లో మార్చారు. అయితే ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ పన్ను బకాయిల చర్చల్లో ఈ అంశం వెలుగు చూడటంతో రెవెన్యూ అధికారులకు బాధ్యత గుర్తుకొచ్చింది. దీంతో మున్సిపల్ అధికారులు పూర్తిస్థాయిలో వైసిపి కార్యాలయానికి సంబంధించిన పన్ను బకాయి వివరాలు విచారించగా సుమారు 18 నెలలుగా పన్ను బకాయిలు చెల్లించడం లేదని మొత్తంగా రూ.3 లక్షలా 36 వేలకు పైగా బకాయి ఉన్నట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. వెంటనే వైసీపీ కార్యాలయానికి చేరుకొని మున్సిపల్ అధికారులు తక్షణమే పన్ను బకాయి చెల్లించాలని, లేకుంటే పార్టీ కార్యాలయం ఉన్న సదరు షాపులకు తాళాలు వేస్తామని తెలిపి నోటీసులను అంటించటం జరిగింది. దీంతో ఆ షాపులు లీజుకు తీసుకున్న నిర్వాహకులు వారం రోజులు గడువు అడిగినట్లు సమాచారం. అయితే ఆమంచి వైసిపి కార్యాలయానికి మున్సిపల్ అధికారులు నోటీసులు అంటించడం చర్చనీయాంశమైంది.

'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై చర్చ

మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టిడిపితోనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ అన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని వైష్ణవి ఫంక్షన్ హాలులో టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీపై యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయిలో చర్చా వేదిక నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధికార ప్రతినిధి, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి.. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపిని గెలిపించి.. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ముందుగా మ్యానిఫెస్టో బ్రోచర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నె రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు గుంటుపల్లి నాగేశ్వరరావు, ఐదు మండలాల కన్వీనర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితులకు కిట్లు పంపిణీ

కిట్లు అందజేస్తున్న డాక్టర్ వరుణ్‌తేజ

ప్రజాశక్తి-ఒంగోలు

నగరంలోని 39వ డివిజన్ పరిధిలో ఉన్న వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో 13 మంది ఫైలేరియా బాధితులకు మెడికల్ కిట్లను హాస్పిటల్‌లో వైద్యాధికారి పివిబి.వరుణ్ తేజ గురువారం అందజేశారు. ముందుగా అతిసార వ్యాధిపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి

యుద్ధ ప్రాతిపదికన చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. జలవనరులు, పశ్చిమ కష్ణా కెనాల్ నిర్వహణ అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కష్ణా జలాలను విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు. బుధవారం 500 క్యూసెక్కుల నీరు విడుదలయ్యిందన్నారు. బాపట్ల జిల్లాలో ప్రస్తుత సీజన్‌లో 49 టి.ఎం.సిల తాగు, సాగునీరు అవసరం కానుందన్నారు. తొలుత మున్సిపాలిటీలలోని మూడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, గ్రామీణ ప్రాంతాలలోని 65 తాగునీటి చెరువులు నింపాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం తాగునీటి అవసరాల కోసం 4 టి.ఎం.సిలు కావాలన్నారు. ప్రస్తుతం వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు సమగ్ర ప్రణాళికతో తాగునీటి చెరువులను పూర్తిగా నింపాలన్నారు. తదుపరి రైతుల అవసరం మేరకు సాగునీటి చెరువులను నింపాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కాల్వల వార్షిక నిర్వహణ మరమ్మతు పనులను ఇంజినీరింగ్ అధికారులు చేపట్టాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు. వ్యవసాయ ఖరీఫ్ సీజన్ వార్షిక ప్రణాళిక మేరకు 67 టి.ఎం.సిల నీరు విడుదలకు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. జిల్లాలో 3.79 లక్షల ఎకరాల ఆయకట్టు భూములకు కాల్వల ద్వారా సాగునీరు అందుతుందన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జలవనరుల శాఖ ఎస్.ఇ మురళికష్ణ, డి.ఇ ఎన్.కె.వి.ప్రసాదరావు, పశ్చిమ కెనాల్ ఇ.ఇ ఎస్.మల్లిఖార్జున, ఇ.ఇ, డి.ఇ, ఏ.ఇలు పాల్గొన్నారు.

యూపీఐ పేమెంట్స్‌లో

మోసాల పట్ల జాగ్రత్త

ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎవరైనా దుకాణాలు, షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి నగదు చెల్లిస్తామని, మీ ఫోన్ లేదా మీ యూపీఐ పిన్ అడుగుతున్నారంటే మోసం చేస్తున్నారని గ్రహించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ప్రజలను హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ యూపీఐ పేమెంట్స్‌లో మోసాలు గురించి వివరించారు. దుకాణదారులు అపరిచిత వ్యక్తులకు యూపీఐ పిన్ నెంబర్ చెప్పవద్దని, యూపీఐ మోసాల పట్ల విజ్ఞతతో ఉండాలని, ఒక్కసారి సైబర్ నేరస్తుల వలలో పడి డబ్బులు పోగొట్టుకుంటే తిరిగిపొందటం చాలా కష్టమని తెలిపారు. టెక్నాలజీ పెరిగిపోయిన తర్వాత మనీ ట్రాన్స్‌ఫర్ చేయడం, ఆన్లైన్ పేమెంట్స్ చేయడం చాలా సులువైపోయిందన్నారు. స్మార్ట్‌ఫోన్‌లో పేమెంట్స్ యాప్స్ ఉపయోగించి సులువుగా లావాదేవీలు చేస్తున్నారన్నారు. లక్షల రూపాయల ట్రాన్సాక్షన్స్ కూడా క్షణాల్లో జరిగిపోతున్నాయన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు మీ దుకాణాలు, షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి ఫోన్ పే, గూగుల్ పే లేదా ఇతర పేమెంట్ యాప్‌ల ద్వారా నగదు చెల్లిస్తామని, మీ మొబైల్ ఫోన్ తీసుకొని మీ ఫోన్ నుండి ముందుగా రూ.1 ని పంపిన తర్వాత యూపీఐలో మనీ రిక్వెస్ట్ పంపి మీ అకౌంటులోని ఉన్న డబ్బు మొత్తం దొంగిలిస్తున్నారన్నారు. కావున ఎట్టి పరిస్థితులలోను మీ ఫోన్ ఇతరులకు ఇవ్వడం గానీ, మీ ఫోన్‌కి వచ్చిన ఓటిపిని ఇతరులకు చెప్పడం గానీ చేయకూడదని ఎస్పీ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదని, ఇలాంటి లింక్స్‌తోనే మోసాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. యూపీఐ పేమెంట్స్ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే మోసపోవాల్సి వస్తుందని, ఒకవేళ మీరు మోసానికి గురైతే వెంటనే సంబంధిత బ్యాంక్, మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని తెలిపారు.

నేడు ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు రాక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు శుక్రవారం ఒంగోలు వస్తున్నారని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి డి.వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. సుస్థిరాభివద్ధి లక్ష్యాలు, నవరత్నాల అమలుపై మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రకాశం భవనంలో సంబంధిత శాఖలతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొంటారని తెలియజేశారు.

హనుమాయమ్మ కుటుంబసభ్యులకు పరామర్శ

టిడిపి తరపున రూ.5 లక్షల చెక్కు అందజేసిన సత్య

రూ.5 లక్షల చెక్కు అందజేస్తున్న దామచర్ల సత్య

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పంచాయతీ పరిధి రావివారిపాలెంలో ఇటీవల దారుణ హత్యకు గురైన అంగన్వాడీ కార్యకర్త సవలం హనుమాయమ్మ కుటుంబసభ్యులను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య గురువారం సాయంత్రం పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ నుండి రూ.5 లక్షల చెక్కును హనుమాయమ్మ కుటుంబ సభ్యులకు సత్య అందజేశారు. హనుమాయమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు కామని నాగశ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్, హనుమాయమ్మ భర్త సవలం సుధాకర్, టిడిపి నాయకులు కొమ్మినేని వెంకట్రావు, మేడికొండ శ్రీను, తోకల భారతి, చుండూరు పద్మావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అఖిల భారత కార్యదర్శి లక్ష్మయ్య

రవాణారంగ కార్మికులకు

సామాజిక భద్రత కల్పించాలి

ఏఐటిడబ్ల్యుఎఫ్ అఖిల భారత కార్యదర్శి లక్ష్మయ్య డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ అఖిల భారత కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్. లక్ష్మయ్య మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పరిస్థితులు రోజురోజుకీ మారిపోతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటార్ వెహికల్ చట్టం ఫలితంగా అన్ని రాష్ట్రాల్లో రవాణా రంగ కార్మికుల జీవన పరిస్థితులు తారుమారుగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితికి తీసుకొచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రవాణా రంగం కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడి జూన్ 1 నాటికి 50 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా పలు అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. రాబోయే రెండు మూడు నెలలు పాటు రవాణా రంగా కార్మికుల జీవన పరిస్థితులపై కరపత్రాలు, పుస్తకాలు, వాల్ పోస్టర్లు జాతాల ద్వారా విస్తతంగా కార్మిక వర్గంలోకి తీసుకెళ్లాలని రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయించింది. సమావేశంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్, ఏపీ లారీ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు రాష్ట్ర నాయకులు పోలినాయుడు గోపి, లక్ష్మణ్, మహమ్మద్ బేగ్, తంబి శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.